# పాపము, ఏలుచున్న శక్తి

## Sin, a Reigning Power

**పాఠ్యోద్దేశము:** జీవ నియమమును బట్టి జీవించని వ్యక్తి "స్వభావము" పై పాపము యొక్క ప్రభావమును మరియు అది తమ శరీరమును దుష్టత్వమునకు ఉపయోగించునట్లు ఎలా ప్రభావితం చేయునో తెలియజేయుట.

**లేఖనము:** రోమా 6:11-14.

## ఉపోద్ఘాతము

*పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము. 1 యోహాను 3:4.*

ఆజ్ఞాతిక్రమముగా ఉండుటను మనము ఎలా అరికట్టగలము? మనము చట్టము యొక్క పరిమితులలోనే జీవించుచున్నాము. మనము పాపులుగా మారుటను ఎలా అరికట్టగలము? జవాబు ఒక్కటే మనము చట్టమునకు విధేయులైయుండాలి. భూమి మీద ఒకే ఒక వ్యక్తి ఇప్పుడు మనము మాట్లాడుతున్న చట్టము యొక్క పరిమితులలో జీవించియుండియు పాపిగా మారుటను అరికట్టెననే సంగతిని మనం గ్రహించనంత వరకు ఇది తేలికైన సందర్భంగా కనబడుతుంది. ఆయనే యేసుక్రీస్తు. అనేకమంది అతిక్రమించిన ఈ చట్టము ఏమిటి?

పాపము ఆజ్ఞాతిక్రమమైయున్నది కనుక పాపమును అర్థం చేసుకొనుటకు ముందు జీవ నియమమును మనము తప్పక అర్థం చేసుకొనవలెను. యోహాను మాట్లాడిన చట్టము జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము లేదా దేవుని ధర్మశాస్త్రము అయి ఉన్నది (రోమా 8:2,7). ఇది క్రొత్త నిబంధనలో చెప్పబడెను (రోమా 8:10). ఇది క్రీస్తు నియమము (గలతీ. 6:2). ఇది మన శరీర జాగ్రత్త విషయంలో స్వాభావిక నియమము మనకు సహకరించునట్లు మన ఆత్మల యొక్క అభివృద్ధి విషయములో సహకరించును. మన శరీరములు పనిచేయుటకు దేవుడు ఏలాగు మనలను సృజించెనో తెలియని వైద్యుడ్ని మనము ఎన్నుకొనుటకు తలంచము. మన "స్వభావము"నకు యేసు జీవపు వెలుగైయున్నాడు. 1 యోహాను 1:1-4 చూడుము.

మన ఆత్మలలో దేవుని స్వభావమునందు మానవాళి సృజింపబడెను. దేవుని జీవ నియమము మన జీవిత సమర్థత కన్పించు స్థితిని వివరించును (హెబ్రీ. 12:9; యాకోబు 3:9). ఈ జీవనియమాన్ని మనం మన ఆత్మకు అన్వయించినట్లయితే ఇది మన గుణములో, వ్యక్తిత్వములో దేవుడు మరియు క్రీస్తు యొక్క స్వభావమును చొప్పించును (రోమా 1:19; 8:29). అయిననూ, ఇది దేవుని సృష్టిలో ఆయన నిత్య ఉద్దేశమైయున్నది.

## పాఠము

మన నిజమైన సామర్థ్యత నుండి మనలను దూరము చేయు పాపము యొక్క విధానమును మనము సులభముగా అర్థము చేసుకోవచ్చు. పాపము అజ్ఞాతిక్రమమైనది. దేవుని జీవ నియమముతో జీవితములను మనము జీవించునప్పుడు మరింత పాపము (అజ్ఞాతిక్రమం) మన స్వభావమును ప్రభావితం చేయును (రోమా 1:21-27). పాపము మనకొరకైన దేవుని ప్రస్తుత గురిని ఒక ప్రతికూలమైన విధానములో ప్రభావితము చేయును. మరియు నిత్యత్వములో ఆయనతో మనము కుమారులుగా ఉందుమనే మనకొరకైన దేవుని ప్రణాళికను పాపము రద్దు పరచగలదు. పాపము మనలను దేవుని నుండి వేరుచేయును. ఎందుకంటే మన జీవితాలను గూర్చిన దేవుని నియమము దేవుని స్వభావమే. ఉదాహరణకు, దేవుడు ప్రేమాస్వరూపి; కాబట్టి, మన స్వభావముల "క్రొత్త సృష్టి"లో మనం ప్రేమను తప్పక వృద్ధి పరచుకోవాలి. మనం దేవుని జీవ నియమాన్ని అనుసరించనప్పుడు పాపిగా మారుటను అడ్డుకోవడం అసాధ్యం. పాపము మన జీవితాలలో అధిగమించే శక్తిగా లేనపుడు, అజ్ఞాతి క్రమమైన పాపాన్ని సాధకం చేయడం అసాధ్యం. దీని ఫలితంగా దేవుడు మనల్ని సృష్టించడానికున్న ఆయన ఉద్దేశంలో మనం వైఫల్యం చెందుతాము, అయితే మనం శ్రేష్ఠమైన వారిగా మారటానికున్న మన లక్ష్యం కోసం మనం దేవుని సహాయంపై ఆధారపడగలము (రోమా 6:15,16). నీతి ప్రవర్తనే మన లక్ష్యం; అయిననూ, మన ప్రవర్తననేది మన స్వభావము యొక్క ఆరోగ్యమును బట్టి ప్రేరేపించబడుతుంది. మన స్వభావము యొక్క ఆరోగ్యం లేదా మన అంతరంగ పురుషుడు అనేది జీవ నియమమును బట్టి కాని క్రీస్తు నియమమును బట్టి గాని నిర్వచించబడుతుంది (గలతీ. 6:2).

మన అంశము ఇలా ఉదాహరింపబడగలదు: మన ఆత్మల కొరకైన జీవ నియ మము స్వాభావిక నియమము యొక్క విభాగానికి చెందినది. మన అంశము ఇలా ఉదాహరింపబడగలదు: ఒక వ్యక్తి టమాటాలను ఉత్పత్తి చేయుటకు నిర్ణయించు కొనెను. టమాటాల ఉత్పత్తిని వివరించు స్వభావ నియమము ఒకటి ఉన్నది. పరిపూర్ణమైన టమాటాను ఉత్పత్తి చేయుటకు ఒక స్వభావ నియమమునకు తప్పక కట్టుబడియుండవలెను. ఒకవేళ అతడు నియమమును ఉల్లంఘించినట్లయితే అతడు అజ్ఞాతిక్రమముచేత టమాటాలను ఉత్పత్తి చేసినవాడవుతాడు. అతని అజ్ఞాతిక్రమ కార్యాలు టమాటా పంటను అధిగమించి తక్కువ పంట చేతికొస్తుంది లేదా అసలు ఒక్క టమాటా కూడా చేతికి రాదు. స్వభావ నియమానికి సంబంధించి అతడు పాపము చేసాడు. అతడు గుర్తును కోల్పోయాడు.

జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము విషయములలో గాని దేవుని ధర్మశాస్త్ర విషయములలో గాని పాపులుగా మారు ప్రజలు తమ నిజ సామర్థ్యతలో తక్కువవారై తమ సృష్టి

కొరకైన నిజ ఉద్దేశాన్ని కోల్పోతారు (రోమా 8:2,5,7). టమాటాలను ఉత్పత్తి చేయాలని కోరిన వ్యక్తి టమాటా పంటను రక్షించలేనివాడుగా ఉండవచ్చు: అయిననూ, మన ఆజ్ఞాతిక్రమమైన గత కార్యాల నుండి రక్షించి మరియు పాపపు శక్తి నుండి విడిపించుటకు దేవుడు ఏర్పాటుచేసాడు. పాపపు శక్తి యొక్క ప్రతిఫలం ఏమిటి? ఈ క్రింది వాక్యం క్రైస్తవులకు వ్రాయబడింది.

> *కాబట్టి, శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే, మృతులలో నుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి.* రోమా 6:12,13.

క్రైస్తవుల అవయవాలు నీతిసాధనములనే తలంపును పౌలు ఇస్తున్నాడు. మన అంతరంగ పురుషుడు సాధనమును పర్యవేక్షించువాడు. ఈ లోకంలో శరీరమనేది "స్వభావాన్ని" లేదా అంతరంగ పురుషుడ్ని నిర్మించుటకు రూపొందించబడింది (2 కొరింథీ. 4:16; 5:1). బాహ్యపురుషుని శరీరేచ్ఛలు అంతరంగ పురుషుడ్ని ఎలా భ్రష్టు పట్టించి తక్కువ చేస్తాయో అనే వాటిపై మన మనసులకు తిరిగి జ్ఞాపకం చేయడానికి 2వ భాగంలోని మొదటి, రెండవ పాఠాలను మరొక్క సారి పరిశీలన చేయడం అవసరం. రోమా క్రైస్తవులు తిరిగి జన్మించక మునుపు పాపులై యుండిరి. తమ ఆజ్ఞాతిక్రమ దశలో, తమ శరీరాలను దుర్నీతి సాధనములుగా వాడిరి. ఈ రకంగా చేయడంలో, వారు తమ సొంత ఆజ్ఞాతిక్రమ క్రియలకు దాసులుగా మారిరి. దేవుని నీతిని సేవించడానికి బదులు అంతరంగ పురుషుడు తన పాపములో శరీరేచ్ఛను సేవించడం కనబడింది. దేవుడు అతనికిచ్చిన శరీరాన్ని తప్పుడు ఉద్దేశం కొరకు వాడాడు. జీవ నియమము ప్రకారం అభివృద్ధి చెందడానికి సృష్టించబడిన అంతరంగ పురుషుని అభివృద్ధిని ఇది అడ్డుకున్నది.

ఈ కథ మన అంశాన్ని ఉదహరిస్తుంది. ఉదాహరణకు, ఒక రైతు అనేక ఎకరాల టమాటాల పంటను మరియు చాలా మంచి వ్యవసాయ భవనాలను కలిగియున్నాడు. ఈ పంటను పండించే కార్యక్రమ అవసరతతో వాడబడటానికి ఉపయోగించే ట్రాక్టర్ అనే సాధనాన్ని కూడా అతడు కలిగియున్నాడు. అతడు పలు విధాలైన ఇతర వ్యాపకాలతో తీరిక లేని వాడు. గనుక, ఈ శక్తివంతమైన మరియు ఉపయోగకరమైన సాధనము ట్రాక్టరును నడపడానికి అతడు ఒక యౌవనస్థుడ్ని పనిలో పెట్టుకున్నాడు. ఆ యంత్రాన్ని సరైన విధానంలో ఎలా ఉపయోగించాలో ఆ యౌవనస్థుడు సూచించ బడ్డాడు. ఆ యౌవనస్థుడు ఆ నడిపే స్థానాన్ని అంగీకరించి మంచి కోసం వాడతానని చెప్పాడు. సమయం జరుగుచుండగా యౌవనస్థుడు ఆ తోట యజమాని పట్ల చెడు మనస్సును వృద్ధి చేసుకున్నాడు. అతడు అకస్మాత్తుగా ట్రాక్టర్‌ను నిరుపయోగంగా అందమైన టమాటా పంటను దున్నుతూ వ్యవసాయ భవనాలను కూడా నాశనం చేసాడు. మంచి పనులు చేయడానికే ట్రాక్టరు తయారుచేయబడింది, కాని దాన్ని నియంత్రించేవాడు ఆజ్ఞాతి క్రమమైయ్యాడు. అన్ని ప్రమాణాలను బట్టి, అతనికి అప్పగింపబడిన సాధనాన్ని ఆజ్ఞాతిక్రమంగా నిరుపయోగపరచి నందుకు అతడు ఒక పాపి.

అలాగే ఒక క్రైస్తవుని అంతరంగ పురుషుడు మరియు అతని లేదా ఆమె శరీరము యొక్క సంబంధాన్ని గూర్చిన సమాన కథను మనం చూస్తాము. తమ ఆత్మకు సేవ చేయడానికి దేవుడు ప్రజలకు ఒక శరీరాన్ని ఇచ్చాడు. దేవుని నీతి కొరకు తమ శరీరముతో మరియు వాడుటకై ఒక వ్యక్తి యొక్క ఆత్మ లేదా "స్వభావము" ఆశించ బడింది (యాకోబు 2:12, 13). కొన్నిసార్లు క్రైస్తవుల నియంత్రణ కేంద్రం లేదా ఆశా నిగ్రహము ఆజ్ఞాతిక్రమమైనదిగా మారుతుంది; కాబట్టి, వారు తమ అవయవములను దుష్టత్వానికి సాధనాలుగా వాడవచ్చు. ఆశానిగ్రహము గల సంఘ సభ్యులు అట్టివారికి సహాయం చేసి వారు నియంత్రించబడునట్లు చేయాలి (1 థెస్స. 5:8; యూదా 20-23). జీవ నియమమును కలిగియుండని ఈ లోక ప్రజలు తమ శరీరాలను నీతికి సాధనములుగా ఉపయోగించలేరు. రోమాలో క్రీస్తు సంఘ సభ్యులు తిరిగి జన్మించినట్లుగా వారు కూడా తిరిగి జన్మించాలి (రోమా 6:17; 16:16).

ఈ యౌవనస్థుడైన ట్రాక్టరు డ్రైవరికి అతడ్ని ప్రేమించిన ఒక స్నేహితుడున్నాడని అనుకొందాము. ఈ స్నేహితుడు ఆ తోట యజమాని కుమారుడే. అయితే ట్రాక్టర్ని మంచి కొరకు వాడతానని ఋజువు చేసుకొనుటకు ఆ యౌవనస్థుడు మరొక అవకాశమును కలిగియుండాలని అతడు కోరాడు. అయినప్పటికిని, తను తాను ఋజువు చేసుకోవాలనే ఆ యౌవనస్థుని కోరికపై ఇది ఆధారపడివుంది. యౌవనస్థుడు తన తప్పును తెలిసికొని చాలా బాధపడ్డాడు. అతడు మరొక అవకాశాన్ని కోరాడు. యజమాని రెండు సమస్యల్ని చూస్తున్నాడు. ఒకటి, అతని గత పాపమును బట్టి కలిగిన నష్టాన్ని ఎవరు చెల్లిస్తారు. రెండవది, ఆ యౌవనస్థుడు మరింత నష్టానికి కారణంకాడని ఎవరు చెప్పగలరు.

ఈ విషయమునొద్ద ఆ యౌవనస్థుని స్నేహితుడైన రైతు యొక్క కుమారుడు అతడ్నింకను ప్రేమిస్తున్నానని చెప్పుచున్నాడు. మరియు గత నష్టమంతటిని తనే భరించి భవిష్యత్తు యొక్క బాధ్యత కూడా తనదే అని చెప్పెను. ఆ కుమారుడు యౌవనస్థుని స్వభావమునందు వచ్చిన మార్పును బట్టి ఈ సహాయమును అనుగ్రహించెను. ఆ మార్పు ఏమిటంటే భవిష్యత్తులో ఆ సాధనాన్ని ఉపయోగించుటను గూర్చి మంచి ఆలోచనయు గతములో అతడు చేసిన దానికి అతని బాధయు కారణాలు.

ఆత్మీయకోణములో మన స్వంత జీవితములో కూడా ఇదే కథను చూస్తాము. అయితే మన స్నేహితుడు యేసు. యేసు మనకు శరీరములను, ఆత్మలను అనుగ్రహించిన వాని యొక్క కుమారుడు. ఆత్మీయకోణములో వ్యత్యాసము ఏమిటంటే పాపమునకు జరిమానా మరణము.

అయిననూ మన ఆజ్ఞాతిక్రమ క్రియలకొరకై చెల్లించుటకు యేసు తనభౌతిక జీవితమును ఇచ్చిన మన దుర్విని యోగము కొరకు ఇంకను ఆయన రక్తము చెల్లిస్తూ ఉన్నాడు. తిరిగి జన్మించుట చేత మరియు విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట చేత క్రైస్తవులు దేవునితో సమాధానపరచబడిరి (రోమా 4:25, 5:11).

లోకంలో "ఆదామునందు"న్న పరిపక్వత గల ప్రజల కొరకు ఇది ఎలా పని చేయును? మొదటిగా వారు తమ శరీరములను ఉపయోగించుటను గూర్చి మార్చు కొను వైఖరిని తప్పక వృద్ధి చేసుకొనవలెను. వాటిని వాడుటకు అవి నీతి సాధనములుగా రూపొందింపబడెనని వారు తప్పక నిశ్చయించుకోవలెను. ఇది పశ్చాత్తాపము. వారి పశ్చాత్తాపము వారి భవిష్యత్తు ప్రవర్తనయందు కనపరచబడును (లూకా 3:8). అయిననూ, వారు పాపులైయున్నారనే వాస్తవాన్ని తమ పశ్చాత్తాపము మార్చదు. మన స్నేహితుడు యేసుక్రీస్తు ఆయన మన స్థానములో చనిపోయినప్పుడు మన కొరకు సమస్యను సులభము చేసెను (2 కొరింథీ. 5:21).

బాప్తిస్మమునందు యేసుతో చనిపోవుట చేత ఆజ్ఞాతిక్రమ క్రియలను చేసిన ప్రజలు సిలువ వేయబడగలరు (రోమా 6:6). ఇది వారి భౌతిక శరీరములను చంపదు. రైతు ట్రాక్టరును ఏలాగు నాశనం చేయలేదో అట్లే వారి శరీరాలు నాశనం చేయబడవు. మరొక రీతిగా చెప్పాలంటే, సాధనాన్ని నియంత్రణలో ఉంచుకొన్న వ్యక్తి క్షమించబడ్డాడు. బాప్తిస్మమునందు, నీతిని సేవించుటకు అతడికి దేవుడిచ్చిన శరీరమును దుర్వినియో గపరచిన ప్రాచీన పురుషుడు అతని పాపముల నిమిత్తమై చావవలెను. యేసుతో బాప్తిస్మము నందు ప్రాచీన అంతరంగపురుషునికి నిజమైన సిలువ మరణము ఉన్నది. కాని అదే పవిత్రపరచబడిన వ్యక్తికి నిజమైన పునరుత్థానము కూడా ఉన్నది. అతడు లేదా ఆమె అదే శరీరాన్ని నిర్వహించుటకు ఒక క్రొత్త వైఖరితో దానిని ఉపయోగించడానికి తిరిగి నియమించబడ్డారు.

బాప్తిస్మమునందు ఏమి జరుగునో అను దానిని గూర్చి మనము ఎరిగినవారుగా ఉండవలసిన అవసరత ఉన్నది. యేసు క్రీస్తు యొక్క మరణము, సమాధి మరియు పునరుత్థానము నందు దేవుడు మనకొరకు చేసిన దానిని పూర్తిగా అభినందించుటకు అది ఎంతో అవసరము. యేసుతో మరణించుటకు యేసు పాతిపెట్టబడుటకు మన ప్రాచీన ఆజ్ఞాతిక్రమ "స్వభావము" అనుమతించబడెను. అదే మృతిచెందిన స్వభావము దేవుని శక్తి చేత జీవితము యొక్క క్రొత్తదనములో నడుచుటకు పునరుత్థానము పొందెను. క్రైస్తవులు జీవితములో ఒక క్రొత్త గురిని కలిగియున్నారు (గలతీ. 6:15). నీతి సాధనములుగా శరీర అవయవములను ఉపయోగించు ఉద్దేశముతో మృతులలో నుండి సజీవులైన ప్రజలవలె దేవునికి మనల్ని మనం సమర్పించుకొన ఆశ కలిగి యున్నాము.

నీతిని **జరిగించని** క్రైస్తవుడు విశ్వాసము చేత నడుచుటను ఆపివేసెను (1 యోహాను 3:7-10). విశ్వాసము ద్వారా నీతిమంతునిగా తీర్చబడు సిద్ధాంతమును ఇది వ్యతిరేకించును. అతడు లేక ఆమె ఇక ఏమాత్రము దేవునితో సమాధానపర్చ బడలేరు. ఈ వ్యక్తి అతడు లేక ఆమె వాస్తవముగా దౌర్భాగ్యమైన వ్యక్తి అని గ్రహించ వలసిన అవసరత ఉన్నది (2 పేతురు 2:19-22). వారు పశ్చాత్తాపపడవలెను. విశ్వాసము చేత నడవడం ప్రారంభించవలెను మరియు నీతి సాధనముగా వారి శరీరములను సరిగా వాడుట చేత వారి పశ్చాత్తాపమును చూపించాలి. అపొ. కార్య. 8:20-24లో ఒక **విశ్వాసహీనమైన** క్రైస్తవుడు ఏమిచేయవలెనో తెలుపు ఉదాహరణను మనము కలిగియున్నాము. సీమోనుకు పేతురు యొక్క సలహా ఏమిటంటే పశ్చాత్తాపపడి ప్రార్థన చేయుమని చెప్పెను.

మనము క్రైస్తవులముగా మారినపుడు మనకు అనేక మంచి విషయాలు జరుగుటను మనము చూసాము. ఏమి మారదో దానిని గూర్చి మనము కడు జాగ్రత్తకలిగిన వారమైయుండాలి. మనం ఒకే విధమైన శరీరాన్ని కలిగియున్నాం, మరియు చాలా వరకు ఒకే విధమైన బలహీన గుణాన్ని కలిగియున్నాం. మన క్రైస్తవ జీవితము యొక్క ఆరంభములో మన వ్యక్తిత్వము ఖచ్చితముగా యేసువలే ఉండక పోవచ్చు (కొలస్స. 3:8-10). అయిననూ, మనము పాపమునుండి మరియు మోషే ధర్మశాస్త్రము నుండి విడుదల పొందియున్నాము. కనుక మన జీవితము యొక్క మిగిలిన భాగాన్ని పవిత్రపరుచుకొనుటకై ఇవ్వడానికి మనము స్వేచ్ఛ కలిగినవారము. దీని అర్థమేమిటంటే మృతులలో నుండి సజీవులైనవారి వలే దేవునికి మనల్ని మనము సమర్పించగలము మరియు మన శరీర అవయవములను నీతి సాధనములుగా వాడగలము.

## చర్చకోసం ప్రశ్నలు

1. పాపము యొక్క నిర్వచనమును తెలుపుము.
2. రోమా 8:2,7కు సంబంధించి ఆజ్ఞాతిక్రమమును వివరించుము.
3. మన నిజమైన ఉద్దేశము నుండి మనలను పాపము ఎలా దూరపర్చును?
4. మనలను దేవుని నుండి పాపము వేరుపరుస్తుందనునది యుక్తియైనది ఎందుకు?
5. దేవుని జీవ నియమమును మానవుడు అనుసరించనప్పుడు మానవుని సామర్థ్యతా శక్తికి ఏమి జరుగును
6. రోమా 6:12,13 ప్రకారము మన క్రొత్త జన్మకు ముందు మన అనేక పాపములలో ఒక పాపము ఏమిటి?
7. మన భౌతిక శరీరమును మనము ఎలా ఉపయోగించవలెను?
8. చెడు ఉద్దేశము కొరకు తన శరీరమును వాడటం ప్రారంభించిన క్రైస్తవుని కోసం సంఘం ఏమి చేయాలి?
9. బాప్తిస్మము యొక్క క్రొత్త జన్మ చివరి ప్రక్రియలో ఏమి జరుగుతుంది?